# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనము

## - తాడి బోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి,మార్చ్17 (ప్రజాజ్యోతి):** పరాభవం భయం వద్దు! పరాభవనామ సంవత్సరంలో అన్నీ పరాభవాలే జరుగుతాయని భయపడాల్సిన అవసరం లేదనీ, ఒక్కోసారి అవమానము కూడా ఒక బహుమానము అవుతుంది అని హాస్యబ్రహ్మ శంకరనారాయణ అన్నారు. పేరులో ఏముంది పెన్నిధి అని, మన్మధనామ సంవత్సరములో అందరూ మన్మధులయ్యారా? రాక్షసనామ సంవత్సరములో అందరూ రాక్షసులయ్యారా? అని చమత్కారంగా ప్రశ్నించారు. ప్రసంగం యావత్తు ఛలోక్తులు కురిపించి హాస్యభరితం చేశారు. పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్ లో గల విశాఖ శారదాపీఠ పాలిత వేంకటేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో పాలకమండలి వారి సహకారంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రదీపనము చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనానికి కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని రసవత్తరంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాస్యబ్రహ్మ, పాత్రికేయులు డాక్టర్ శంకరనారాయణ విచ్చేసి ప్రసంగించారు. అతిథులుగా చిత్రకవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు, వి. ఎస్. ఆర్. సోమయాజులు (సాహితీ విమర్శకులు) ఆర్కిటెక్ట్ ఎండూరి సురేష్ బాబుగార్లు హాజరై వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం,కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం అని అన్నారు. ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక. తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనోనేత్రాలతో దేనినైనా దర్శించి ముగ్ధ మనోహరముగా,సరళంగా,భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి అని అన్నారు. కవి నిత్యనూతన సృష్టి చేస్తూ ఉంటాడు. ఈ వసంతఋతువు నిత్యనూతనానికి ప్రతీక. వసంతకాలమున కలిగేటటువంటి సహజసిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో కవి కూడా నిరంతరము రసాత్మకమైన తన కవితాగానంతో అందరిని ఆనందడోలికలలో మంచెత్తుతూ హృదయాలను పరవశింపజేస్తుంటాడు అని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన కవికోకిలలు 50 మంది తమ కవితా మాధుర్యాన్ని పంచిపెట్టి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిథులను,కవులను సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాల నడుమ శాలువ, పగడీ, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటెక్ట్ ఎండూరి సురేష్ బాబు సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి సభ్యులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణి సాంబశివరావు,ఉమా చంద్రశేఖర్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, జనార్ధన్, జి వి . రావు, జిల్ మల్లేష్, నండూరి వెంకటేశ్వర రాజు మరియు శివరామరెడ్డిలతో పాటు భక్తులు కూడా అధికసంఖ్యలో పాల్గొన్నారు. తదనంతరం తీర్థ, ప్రసాదాల వినిమయం జరిగింది.



# విద్యారంగానికి 30% బడ్జెట్ కేటాయించాలి

## - రూ.7,500 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి
## - ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు

**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో విద్యారంగానికి కనీసం 30 శాతం బడ్జెట్ కేటాయించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ప్రకటనను విడుదల చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి 20 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు. విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం వల్ల కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రూ. 7,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ బకాయిల ఆలస్యం కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించలేక కొంతమంది విద్యార్థులు



కళాశాలలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలన్నింటిని విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఫ్యూచర్ సిటీ రోడ్డు కోసం భూములు ఇచ్చేది లేదు



## - నిరాహార దీక్షలో నిరసన గళం విప్పిన రైతులు
## - మర్లకుంటతండాలో రైతుల నిరాహార దీక్షలు

**యాచారం, మార్చి 17 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీ భూసేకరణకు ససేమిరా భూములు ఇచ్చేది లేదని రైతులంతా భీష్మించుకొని తమ నిరసన గళం విప్పారు. ఫ్యూచర్ సిటీ రోడ్డు కోసం భూములు ఇచ్చేది లేదంటూ రైతులు కలసి కట్టుగా నిరాహారదీక్షకు దిగారు. మంగళవారం కురుమిద్ద గ్రామం మర్లకుంటతండాలో రైతులు నిరాహార దీక్షకు పూనుకున్నారు. రైతులు విస్లావత్ శంకర్ ఇతరులు మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ కోసం తమ భూములు సేకరిస్తున్నారని కోర్టులో స్టే ఉందని అవార్డులు రద్దయ్యాయని చెప్పారు. మర్లకుంటతండా, మంగలిగడ్డతండా, పోతుబండతండాలలో ఫ్యూచర్ సిటీ రోడ్డు కోసం దాదాపు 32 ఎకరాల భూమిని సేకరిస్తున్నారని చెప్పారు. భూసేకరణ క్రమంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు ఆగేది లేదని రోడ్డుకు మాత్రం భూములు ఇవ్వాలని రోడ్డుకు భూములు ఇస్తే మిగతా భూములు వదిలేస్తామని అధికారులు బెదిరింపులకు పాల్పడుతూ రైతుల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. రోడ్డుకు భూములు వదిలితే మిగతా భూములు కూడా వదిలేస్తామని కల్లబొల్లి మాయ మాటలు చెబుతూ రైతుల్ని నమ్మించి మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ఏదేమైనా తమ భూములు వదిలిపెట్టేవరకు సమస్య పరిష్కారమయ్యే వరకు నిరాహార దీక్షను విరమించబోమని రైతులు తెగేసి చెప్పారు.

# సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్‌లో సత్తా చాటిన కానిస్టేబుల్ అశోక్

## - సీపీ, డీసీపీ చేతుల మీదుగా పురస్కారం



**బాలానగర్, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** ఇటీవల నిర్వహించిన సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్లో బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ అశోక్ అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో తన నైపుణ్యాన్ని చాటుకుని తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ డా. రమేష్‌రెడ్డి, కానిస్టేబుల్ అశోక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన ప్రతిభను కొనియాడుతూ నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, సీటీసీ ఏసీపీ గంగారాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజుతో కలిసి కానిస్టేబుల్ అశోక్, బాలానగర్ జోన్ డీసీపీ రితి రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీ నగదు పురస్కారం అందించి కీలక సూచనలు చేశారు. పోలీసులు ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయి. నేర పరిశోధనలో ప్రతిభ చూపిన వారిని గుర్తించి గౌరవించడం వల్ల, తోటి సిబ్బందిలో కూడా ఉత్సాహం పెరుగుతుందని డిసిపి అభిప్రాయపడ్డారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

## - ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ధి. చేకూరుతుందని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారుబాధిత భర్త విశ్వనాథ్ రెండు లక్షల రూపాయల ఎల్.ఓ.సీ. అందజేశారు నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీ నందు నివాసం ఉండే విజయకుమారి గుండెనొప్పికి సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుదీర్ రెడ్డి సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి రూ 2 లక్షల రూపాయలు ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి ఎంతో దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,ఆందోజు సత్యంచారి,పగిడిమర్రి శంకర్,నారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థికసాయం అందించిన చైర్మన్ జామ్ రవి



**శామీర్ పేట్, మార్చి 17,(ప్రజాజ్యోతి)** అనారోగ్యం కారణాల వల్ల వృద్ధురాలు మృతి చెందడంతో మున్సిపాలిటీ చైర్మన్ జామ్ రవి ఆర్థికసాయం అందజేశారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బండి ముత్యమ్మ అనారోగ్యంతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు సిహెచ్.శ్రీనివాస్ గౌడ్ ఎంసీపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి కి సమాచారం అందించగా, వెంటనే స్పందించిన చైర్మన్ జాం రవి స్థానిక నాయకులతో కలిసి ముత్యమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి, దహన సంస్కారాలకు రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి జగన్నాథం, 6 వ వార్డు కౌన్సిలర్ నీరజ్ గౌడ్,మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు,మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వంగడాల పంట సాగుపై రైతులకు అవగాహన

### - పాల్గొన్న ఏఎంసి డైరెక్టర్ రేగురాజు



**మేడ్చల్, మార్చి 17 (ప్రజాజ్యోతి):** వంగడాల పంటల సాగుపై మేడ్చల్ రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూరు వార్డ్ కార్యాలయంలో వ్యవసాయం సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రైతుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కింద కొత్త పాసు బుక్ వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం కొత్త వంగడాల సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. ఇదే విధంగా ఉద్యాన శాఖలో అందుబాటులో ఉన్న కూరగాయలు విత్తనాల సబ్సిడీపై వివరించారు. డ్రిప్ మల్చింగ్ తీగ జాతి కూరగాయల సబ్సిడీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ మాధవరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ రేగు రాజు, ఏ. ఈ. ఓ లు ఎస్. తేజస్విని, ఎం సుమతి హెచ్. ఈ. ఓ సాగరిక, రైతులు సింగరేణి పోచయ్య, సత్తిరెడ్డి, శేఖర్ రెడ్డి, కోళ్ల వెంకటేష్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్‌లోనే ఎంఎంసి ఆఫీస్ నిర్మాణం

### -స్థలాన్ని పరిశీలించిన అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు

### -సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన నేతలు



**ఉప్పల్ మార్చ్ 17 ప్రజా జ్యోతి** ఉప్పల్ లోనే మూసీ ఒడ్డున(ఉప్పల్ బాగాయత్) మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ) కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మధుయాష్కీ గౌడ్ (ఎల్బీనగర్) తోటకూర వజ్రేష్ యాదవ్ (మేడ్చల్) మందుముల పరమేశ్వర్‌రెడ్డి(ఉప్పల్) పేర్కొన్నారు ఉప్పల్ భగాయత్ లో 10 ఎకరాలలో రూ. 98 కోట్లతో ఆధునిక హంగులతో చరిత్రలో నిలిచిపోయేలా ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్టుగా చెప్పారు అందరికీ అందుబాటులో ఉండేలా ఉప్పల్ లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేసేందుకు అంగీకరించినసీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మధుయాష్కీ గౌడ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాజీ బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ లు బొంతు శ్రీదేవి ధన్పాల్ రెడ్డి పావని రెడ్డి డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు భగాయత్ లోని ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయబోయే స్థలాన్ని పరిశీలించారు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఉప్పల్ భగాయత్‌ను సంబంధిత విభాగాల అధికారులు ఎంపిక చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎంఎంసీ పరిధిలోని ఉప్పల్ మల్కాజిగిరి ఎల్బీనగర్, మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గాలకు ఉప్పల్ ప్రాంతం అనువైనదన్నారు అన్ని నియోజకవర్గాల వారికి కూడా అందుబాటులో ఉంటుందన్నారు. దీంతోనే మూసీ ఒడ్డున ఉప్పల్ భగాయత్‌లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్టుగా చెప్పారు.



# స్థానిక సమస్యలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసాలపై ఎమ్మార్వోకు డిప్యూటీ కమిషనర్ వినతి పత్రం బిజెపి నాయకులు





**ఉప్పల్ మార్చి 17 ప్రజా జ్యోతి** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా పార్టీ ఆదేశాలతో హబ్సిగూడ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయంలో మంగళవారం ఉప్పల్ తహశీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ డిప్యూటీ కమిషనర్ జి రాజులకు వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు చింతోజు శ్రీనివాసచారి మాట్లాడుతూ.... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, వాటిలో ఏఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు కళ్యాణ లక్ష్మిపేదలకు గృహ నిర్మాణ పథకం రైతులకు రైతు భరోసా భూసమస్యలు పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే నివాస ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, జిహెచ్ఎంసి విషయంలో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ మౌలిక సదుపా యాలు, వీధి దీపాల వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదన్నారు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంతరావు రాష్ట్ర నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్ బొమ్మ గోని రఘుపతి గౌడ్ జిల్లెల్ల రవీందర్ రెడ్డి గడ్డం సాయి కిరణ్ , ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్ బండి పద్మ ,సాదినేని గీత గ్యార రవీందర్,భానోత్ రమేష్ నాయక్, అల్మాపురి సురేష్ ,కట్ట భాస్కర్, పెంటవల్లి వెంకన్న, సోమ శ్రీనివాస్ గుప్త ,దారం వెంకటేష్ గుప్తా ,పిసరి శంకర్, పుచ్చుల అశోక్ ఇల్లిటం నరసింహారెడ్డి కల్మకల లింగం ఉలిగొండ నారాయణదాసు,గడ్డం వెంకట్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి కాలనీలో ట్రాఫిక్ కష్టాలు

### -పరిస్థితిని పరిశీలించిన మాజీ కార్పొరేటర్ -

### - ప్రత్యామ్నాయ రహదారి ప్రారంభించాలంటూ నివాసితుల డిమాండ్



**అల్వాల్ మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** అల్వాల్ మల్లారెడ్డి కాలనీలో తీవ్ర ట్రాఫిక్ రద్దీ సమస్యలపై నివాసితుల ఫిర్యాదుల నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీ కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో తీవ్ర ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి సాధారణ ప్రయాణం కష్టతరంగా మారిందని వివరించారు. చంద్రాపురం కాలనీ ద్వారా వెళ్లే ప్రత్యామ్నాయ రహదారిని వెంటనే క్లియర్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు అధికారులను కోరారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి వాహన రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు:విశ్వేశ్వర్ రావు (ప్రెసిడెంట్),నిఖిల్ (వర్కింగ్ ప్రెసిడెంట్),కిరణ్ (జనరల్ సెక్రటరీ),హరి ప్రసాద్ (వైస్ ప్రెసిడెంట్),రమణ మూర్తి (ట్రెజరర్),భాస్కర్ రావు (అడ్వైజర్) అధికారులు సమస్యను సమగ్రంగా పరిశీలించి త్వరలోనే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ముదిరాజ్



**ఉప్పల్ మార్చ్ 17 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని బీరప్ప గడ్డ లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధుల్లో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సాంక్షన్ అయిన సిసి రోడ్డుల పనులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని పెండింగ్ లో ఉన్న శాంక్షన్ కానీ మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ సిసి రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ ఖచ్చితంగా 4. 5 మీటర్ల వెడల్పు రోడ్డు నిర్మాణం చేయాలని, అవకాశం లేని సందర్భాన రోడ్డు పొడవును పెంచాలని అదేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అదేవిధంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని, వారు అధికారులను కోరడం జరిగింది. కాంట్రాక్టర్ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరత గతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ సీనియర్ నాయకులు కోకొండ జగన్,పండ్ల కిషన్ తిరుపతి యాదవ్,ఏదుల్ల కొండల్ రెడ్డి, వంజరి నర్సింగ్ రావు, బంటి గౌడ్ ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్ శ్యామ్,బాలు రవి,సురేష్, బస్తి వాసులు బాల నరసింహ , మంగమ్మ , శారద,యాదమ్మ, కృప,శ్రీకాంత్ రెడ్డి, మొదలగువారు పాల్గొన్నారు.

# మహావీర్ జయంతి వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

### -ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో జైన్ సేవా సంఘ్ సభ్యుల ఆహ్వానం

**బోయిన్ పల్లి, మార్చి 17. (ప్రజా జ్యోతి):** ఈనెల 26వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భగవాన్ మహావీర్ 2625వ జయంతి వేడుకలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో జైన్ సేవా సంఘ్ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం శాసనసభలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో శాసనసభ విరామ సమయంలో సీఎంను కలుసుకుని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జైన్ సేవా సంఘ్ ప్రతినిధులు వేడుకల ప్రాముఖ్యతను వివరించి, కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించాలని కోరారు. ఆహ్వానం అందజేసిన వారిలో జైన్ సేవా సంఘ్ ఛైర్మన్ యోగేష్ కుమార్ జైన్, అధ్యక్షులు ఉమేష్ కుమార్ జైన్, కార్యదర్శి విమల్ చంద్ జైన్, మహేందర్ జైన్, దిలీప్, అమిత్, ప్రవీణ్, సుమిత్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ యుగంలో నిజనిర్ధారణకు దిక్సూచిగా మారిన ఏఐ

**ఏఐతో తయారు చేసిన కంటెంట్ తీవ్ర సమస్యగా పరిణమిస్తోన్న తరుణంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది: సంగారెడ్డి కలెక్టర్ పీ ప్రావీణ్య**

**వార్తల నిజనిర్ధారణలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం కీలకంగా వ్యవహరిస్తోంది: పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్**

**బాధ్యతాయుతమైన ఏఐ వినియోగం, ఫ్యాక్ట్ చెకింగ్‌పై పీఐబీ వర్క్‌షాప్**



**2026, మార్చి 17** సంగారెడ్డి జిల్లాలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) హైదరాబాద్ విభాగం ఈ రోజు వార్తాలాప్ వర్క్‌షాపును నిర్వహించింది. ఈ కార్యక్రమంలో లింగ వివక్ష సమస్యలు, మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాత్రికేయంలో కృత్రిమ మేధ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథి, విశిష్ట అతిథులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ వర్క్‌షాపులో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 130 మంది పాత్రికేయులు పాల్గొన్నారు. వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన కచ్చితమైన, అధికారిక సమాచారాన్ని ప్రసారం చేయడంలో పీఐబీ పోషిస్తున్న పాత్ర గురించి పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) శ్రీమతి శ్రుతి పాటిల్ వివరించారు. కృత్రిమ మేధ వినియోగం బాగా పెరిగిన ఈ రోజుల్లో వార్తల్లోని నిజానిజాల నిర్ధారణలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం కీలకంగా వ్యవహరిస్తోందని ఆమె తెలిపారు. "తప్పుడు వార్తలను గుర్తించి సరైన సమాచారాన్ని నిష్పక్షపాతంగా ప్రసారం చేయడానికి ఆధునిక సాధనాలు, ఏఐను ఎలా వినియోగించుకోవాలో వార్తాలాప్ శిక్షణ ఇస్తుంది. విలేకరుల రిపోర్టింగ్ ప్రమాణాలను ఈ కార్యక్రమం మెరుగుపరుస్తుంది" అని ఆమె అన్నారు. డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం గురించి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య వివరించారు. ఏఐ ఉపయోగించి తయారు చేసిన కంటెంట్, తప్పుదోవ పట్టించే విజువల్స్, అసత్య సమాచారం తీవ్రమైన సమస్యలుగా పరిణమిస్తున్నాయని తెలిపారు. "ఒక చిన్న తప్పుడు సమాచారం కూడా సమాజంపై, ఆర్థిక వ్యవస్థపై, ప్రజల నమ్మకంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. వార్తాలాప్ తరహా శిక్షణ కార్యక్రమాలు జర్నలిస్టుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తాయి" అని అన్నారు. లింగ సమానత్వం, మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి సీనియర్ జర్నలిస్టు సజయ కాకర్ల వివరించారు. లింగ సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలని, ఈ తరహా ఆలోచనాధోరణిని పెంపొందించడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఇలాంటి సమస్యలపై వార్తల ద్వారా అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆమె వివరించారు. నోట్‌బుక్ ఎల్ఎల్ఎం, చాట్‌జీపీటీ, గూగుల్ పిన్ పాయింట్, ఎలెవన్ ల్యాబ్స్, జెమినీ ఏఐతో సహా జర్నలిజంలో ఏఐ సాధనాల వినియోగం గురించి శ్రీమతి సత్య ప్రియ వివరించారు. తప్పుడు సమాచారాన్ని గుర్తించి, తమ రిపోర్టింగులో కచ్చితత్వాన్ని పెంపొందించుకొనేందుకు ఆధునిక సాంకేతికతలను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలన్నారు. అలాగే ఏఐ వేదికల ద్వారా వ్యక్తిగతమైన, సున్నితమైన అంశాలను పంచుకోవద్దని హెచ్చరించారు. ప్రశ్నలు–సమాధానాలతో వర్క్‌షాపు ముగిసింది. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఏడీజీ సమాధానమిచ్చారు. వారి అభిప్రాయాలను మంత్రిత్వశాఖకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ చర్యలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సహాయక కార్యక్రమాలు, పథకాల గురించి ఏడీజీ వివరించారు.

# నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్

**-రెండు కేసుల్లో 239 ఢిల్లీ గోవా మద్యం పట్టివేత**

**- ఎస్ టి ఎఫ్ టీం లీడర్ అంజిరెడ్డి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు పట్టుకున్నారు**



**శేరిలింగంపల్లి, మార్చి 17 (ప్రజాజ్యోతి):** ఢిల్లీ, గోవా ప్రాంతాల నుంచి ఎయిర్ లైన్స్, రైలు ద్వారా అక్రమంగా తెలంగాణలోకి వస్తున్న సమాచారం మేరకు 239 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను మద్యం బాటిళ్లను ఎస్టీఎఫ్ టీమ్‌లు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు ద్వారా ఢిల్లీ,గోవా ప్రాంతాల నుంచి మద్యం వస్తుందని సమాచారం మేరకు ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 213 నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం బాటిళ్ల విలువ రూ. 4.26 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. మద్యం బాటిళ్లను మారేడ్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. ఎస్టీఎఫ్ డి టీమ్ సీఐ నాగరాజు సిబ్బంది కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం 10పై ఢిల్లీ నుంచి వచ్చిన 26 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో భగవాన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి మారేడ్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 52 వేలు గా ఉంటుందని అంచనా వేశారు.

# ఉప్పల్ డివిజన్లో సినీవర్స్ మల్టీప్లెక్స్ (నూతన మల్టీప్లెక్స్) ప్రారంభోత్సవం



**ఉప్పల్ మార్చ్ 17 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్లోని నూతన మల్టీప్లెక్స్ సినీవర్స్ పేరుతో ప్రారంభోత్సవం చేయడం జరిగింది, కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మల్టీప్లెక్స్ ఓనర్స్ శంకర్ ముద్ర రాజ్ కుమార్ ముద్ర అనిల్ ముద్ర లకు నూతన మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో ఉన్న ఏషియన్ సినీ స్క్వేర్ పేరును మారుస్తూ నూతనంగా సినీవర్స్ మల్టీప్లెక్స్ గుజరాత్ బేస్డ్ బ్రాండ్ మల్టీప్లెక్స్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారిని అభినందించారు అనంతరం ప్రొప్రైటర్లు శంకర్ రాజ్ కుమార్, అనిల్ ముద్ర లో మాట్లాడుతూ సినీవర్స్ మల్టీప్లెక్స్ ఒక గుజరాత్ బేస్డ్ ఫస్ట్ మల్టీప్లెక్స్ విత్ 4కె ప్రొజెక్టర్స్ ,అండ్ డాల్బీ అట్మోస్ స్క్రీన్లతో 7.1 డాల్బీ సౌండ్ సిస్టం లగ్జరీస్ సినిమా ఎక్స్పీరియన్స్ మరి నాణ్యతమైన ధరలకు తినుబండారాలు లభ్యమవుతాయి అని తెలుపుతూ ,వృద్ధులకు పెద్దలకు ఎస్కెలెటర్ ఫెసిలిటీ తో పాటు అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ సీనియర్ నాయకులు అడ్వకేట్ మహేందర్, సుక్క కిరణ్, ఎద్దుల కొండల రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, కడిగే శేఖర్, చిన్న, శ్యామ్ బాలు, సినిమా మేనేజర్ టైసన్ విల్సెంట్ మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సొంత నిధులతో మసీదుకు బాత్రూంలు, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం

**- ప్రశంసలు అందుకున్న మణికంఠ గౌడ్**



**మేడ్చల్, మార్చి 17(ప్రజాజ్యోతి):** సిఎంసి పరిధి మేడ్చల్ డివిజన్ రాయిలాపూర్ లోని పెద్ద మసీదుకు మేడ్చల్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్నగారి మణికంఠ గౌడ్ రెండు బాత్రూంలతోపాటు, ఒక సెప్టిక్ ట్యాంక్ ను తన సొంత నిధులతో నిర్మించారు. గత కొద్ది రోజుల నుండి మసీదుకు బాత్రూంలు లేకపోవడం వల్ల ముస్లిం సోదరులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ సమస్యను ముస్లిం సోదరులు మణికంఠగౌడ్ దృష్టికి తీసుకురావడంతో దాదాపు లక్ష రూపాయల సొంత డబ్బులతో మసీదుకు రెండు బాత్రూంలతోపాటు సెప్టిక్ ట్యాంక్ ను నిర్మించి ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మణికంఠగౌడ్ ను ప్రశంసించారు. అడగగానే మసీదుకు రెండు బాత్రూంలతో పాటు సెప్టిక్ ట్యాంకును నిర్మించి ఇవ్వడం అభినందనీయమని ముస్లిం సోదరులు పేర్కొన్నారు.

**ఘనంగా ఇఫ్తార్ విందు**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాయిలాపూర్ లోని పెద్ద మసీదులో మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ నేత రామన్నగారి మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మణికంఠ గౌడ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# కనాజిగూడ బస్తీలో డ్రైనేజీ సమస్యపై పరిశీలన



**అల్వాల్ మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** కనాజిగూడ బస్తీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై స్థానిక ప్రజల ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు రంగంలోకి దిగారు. ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు బస్తీలో పర్యటించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. సందర్భంగా బస్తి వాసులు తమ ఇబ్బందులను అధికారులకు వివరించారు. సమస్యను సమగ్రంగా పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు అనిల్, సతీష్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, విజయశేఖర్ పాల్గొన్నారు. బస్తి వాసులు వీరేష్, సదానంద్, కన్నా, నరేష్, ప్రభాకర్, మధు, డేవిడ్, శంకర్, సురేష్, యాదగిరి, జమున, కలావతి, సుజాత తదితరులు హాజరయ్యారు.

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు సౌత్ ఇండియ జాయింట్ సెక్రటరీ గా పగిడి సాయికృష్ణ నియామకం

**ఉప్పల్, మార్చ్ 17 ప్రజా జ్యోతి** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు సౌత్ ఇండియ జాయింట్ సెక్రటరీ గా పగిడి సాయికృష్ణ ను నియమిస్తూ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం హబ్సిగూడ లోని కార్యాలయంలో ఈ మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ నియామక పత్రాన్ని పగిడి సాయి కృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీగా నియమితులైన పగిడి సాయికృష్ణ మాట్లాడుతూ "నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ , మా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్‌దేవరకొండ లకు కృతజ్ఞతలు తెలియజేశారు మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. "సంస్థ అభివృద్ధికి పనిచేసుకుంటూనే హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందించి బాధితుల కు అండగా నిలుస్తానన్నారు. నా నియామకం బాధ్యతను మరింత పెంచినట్లుందని వారు అన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన సౌత్ ఇండియా సెక్రటరీ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీజ్ చేసిన వాహనాల వేలం




**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో స్వాధీనం చేసుకున్న వాహనాలను ప్రజా వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఎస్‌హెచ్ఓ శ్రీలత తెలిపారు. ఈ వేలం కార్యక్రమం 18న ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నారు. రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు చెవెళ్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వహించబడుతోంది. ఈ వేలంలో హోండా ఎస్పీ 125, సుజుకి యాక్సెస్ 125 వాహనాలు ఉండనున్నాయి. వాహనాలపై ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనవచ్చని, ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు.

## హస్తేపూర్‌లో పశువులకు గాలి కుంటు టీకాలు



**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని హస్తేపూర్ గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గ్రామంలోని పాడి రైతులు హాజరై తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు గాలి కుంట టీకాలు అత్యవసరమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి భూపాల్ గౌడ్, పశువైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ ఈ సార్ మీ జాడెక్కడ...??



**శామీర్ పేట్, మార్చి 17,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ విద్యుత్ ఏఈ జాడ తెలియకపోవడంతో కౌన్సిలర్ వినూత్న నిరసన చేపట్టాడు. వివరాల్లోకి వెళితే మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగన్ గూడ గ్రామంలో లోవోల్టేజ్ సమస్యలు ఉన్నాయని చెప్పిన, పట్టించుకోకపోగా ఏఈ వెంకటనారాయణకు పలుమార్లు లిఖితపూర్వకంగా మొరపెట్టుకున్న ఎలాంటి లాభం లేదని మంగళవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన చెందారు. విద్యుత్ ఏఈ సారు సమయానికి రారు, ఎప్పుడు చూసినా విద్యుత్ అధికారి కార్యాలయానికి తాళం ఉంటుందని, పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని, విద్యుత్ సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా సరే మరోసారి మంగళవారం అలియాబాద్ విద్యుత్ కార్యాలయానికి వెళ్లి సమస్యలపై ఏఈ అధికారికి విన్నవించుకున్నామని వెళ్లగా విద్యుత్ అధికారి రూమ్ కు తాళం వేశారనీ, ఎన్నోసార్లు ఫోన్లో ప్రయత్నం చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఏఈ కుర్చీకి వినతి పత్రం అందజేసి వినూత్న నిరసన తెలిపినట్లు మీడియాకు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఏ ఈ పై చర్యలు తీసుకోనీ ప్రజా సమస్యలు తీర్చాలని ఆయన కోరారు.

# హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనుల డిజైన్లు పూర్తి





**ఉప్పల్ మార్చ్ 17 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గంలోని హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో, పనుల డిజైనింగ్ ప్రక్రియ పూర్తయింది సుమారు రూ. 30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ సుందరీకరణ పనులకు సంబంధించి చెరువును ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిజైనింగ్ పనులను పర్యవేక్షిస్తున్న విమోస్ ఏజెన్సీ ప్రతినిది యూసుఫ్ శ్రీనాథ్ తో కలిసి చెరువును పరిశీలించారు. చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి ఉండడం వల్ల నాచారం ప్రాంత ప్రజలు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చెరువులోని నీటిని ఖాళీ చేసి చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన ఏజెన్సీ బాధ్యులు చెరువులోని నీటిని తొలగించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు గత 30-40 సంవత్సరాలుగా ఈ చెరువును ఏ ప్రజాప్రతినిధి పట్టించుకోలేదని, ప్రస్తుతం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో చెరువు అభివృద్ధికి రూ. 30 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల హెచ్‌ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాసా రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రైతు భరోసా దరఖాస్తులకు ఆహ్వానం

- మండల వ్యవసాయాధికారి రవినాథ్
- దరఖాస్తుల సమర్పణకు ఈనెల 25 వరకు గడువు
- పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నవారి సంఖ్య 16,155
- మరో 600 మంది రైతులు దరఖాస్తు చేసుకునే అవకాశం



**యాచారం, మార్చి 17 (ప్రజాజ్యోతి):** రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కోసం 2025 - 26 ఏడాదికి గాను రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవినాథ్ తెలిపారు. కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు, గత నెల 28 నాటికి డిజిటల్ సంతకాలు అయినవారు, ఇంతకుముందు పాస్ పుస్తకాలు వచ్చినా దరఖాస్తులు చేసుకొని రైతులు, బ్యాంకు ఖాతా మార్చాల్సిన రైతులు ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి రైతు భరోసా కోసం దరఖాస్తులు సమర్పించాలని చెప్పారు. దరఖాస్తులకు గడువు ఈనెల 25 చివరి తేదీ అని చెప్పారు. దరఖాస్తు సమయంలో రైతుల వద్ద భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, రైతు భరోసా దరఖాస్తు ఫారం ఉండాలన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం రైతు భరోసా కోసం 25 మంది రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఆన్లైన్ గణాంకాల ప్రకారం ఇప్పటికే దాదాపు 16,155 మంది పట్టాదార్ పాస్ పుస్తకాలు కలిగి ఉన్నారని కొత్తగా దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య మరో 600 వరకు చేరవచ్చని చెప్పారు.

# అక్రమ షెడ్ల రాజ్యం... మచ్చ బొల్లారంలో అధికారుల మౌనం!



**అల్వాల్ మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం ప్రాంతంలో అక్రమ కట్టడాలు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా విజయ విహార్ ఎంక్లేవ్ ప్రధాన రహదారిపై అనుమతులు లేకుండా భారీగా షెడ్లు నిర్మాణం జరుగుతుండడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. నిబంధనలు, అనుమతులు అన్న మాటలే లెక్కచేయకుండా నిర్మాణాలు సాగుతున్నా, సంబంధిత మునిసిపల్ అధికారులు మాత్రం మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజలు పదేపదే ఫిర్యాదులు చేసినప్పటికీ ఒక్క చర్య కూడా చేపట్టకపోవడం వెనుక ముడుపుల వ్యవహారం ఉందని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. "ఎన్ని ఫిర్యాదులు చేసినా ఒక్క ఇటుక కూడా కూల్చలేరు" అంటూ కొందరు ప్రతినిధులు సవాల్ విసురుతున్న పరిస్థితి నెలకొనడం, అధికారుల పనితీరుపై ప్రశ్నార్థకంగా మారింది. ప్రధాన రహదారులపై అక్రమంగా ఏర్పడుతున్న ఈ షెడ్లు ట్రాఫిక్ సమస్యలకు, ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. భవిష్యత్తులో ప్రమాదాలకు కారణమయ్యే అవకాశమున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం ఆందోళనకర విషయం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమ షెడ్ల నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారా... లేక అక్రమార్కులకు కొమ్ముకాస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

# అయ్యప్ప సన్నిధానానికి రూ. లక్ష విరాళం

- ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటా
- బిఆర్ఎస్ నేత విగ్నేష్ గౌడ్

**చేవెళ్ల, మార్చి 17 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ళ వార్డులో అయ్యప్ప సన్నిధానం అభివృద్ధికి బిఆర్ఎస్ నాయకుడు కందికొండ విగ్నేష్ గౌడ్ రూ. 1 లక్ష విరాళం అందజేశారు. చెక్కును సన్నిధాన గురు స్వామి యాదయ్యకు మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, 15 వ వార్డు కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు దూత మల్లేష్, డప్పు సువర్ణ చందు సమక్షంలో అందించారు. అయ్యప్ప స్వాముల సౌకర్యాల కోసం సన్నిధానం అభివృద్ధికి విరాళం అందించిన విగ్నేష్ గౌడ్‌ను మున్సిపల్ చైర్మన్ అభినందించారు. ఈ సందర్భంగా విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి సన్నిధానానికి విరాళం అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని తెలిపారు. ఆలయాల అభివృద్ధి, నిర్మాణాలకు కట్టుబడి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రభు సేట్, మాజీ సర్పంచులు ఊరడి నర్సింలు, జంగీర్, మాజీ ఉపసర్పంచ్ విట్టలయ్య, బిఆర్ఎస్ మండల కార్యదర్శి రాంప్రసాద్, శ్రీపాల్, ప్రవీణ్, రాజు, శివకుమార్, యాదయ్య పాల్గొన్నారు.



# కండ్లలో కారం కొట్టి హవాలా డబ్బు దోచుకున్న దుండగులు

**-24 గంటల్లో చేదించిన పోలీసులు... వారి వద్ద నుండి రూ. 77.39 లక్షల నగదు స్వాధీనం**





**కూకట్ పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి పరిధిలో సంచలనం సృష్టించిన రూ. కోటి దోపిడీ కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి సహా నలుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 77.39 లక్షల నగదు, 39,195 ఫ్లైట్ టికెట్ల స్వాధీనం చేసుకున్నట్లు కూకట్‌పల్లి జోన్ డీసీపీ రీతీరాజ్ వెల్లడించారు. బహదూర్‌పురాకు చెందిన ఖుస్రోద్దీన్ తన యజమాని పంపిన హవాలా నగదుపై కన్నేసి, తన స్నేహితుడు ఒమర్ షరీఫ్ గ్యాంగ్‌తో కలిసి దోపిడీకి స్కెచ్ వేశాడు. గత రాత్రి కూకట్‌పల్లిలో కోటి రూపాయల నగదు తీసుకుని వెళ్తుండగా, ముందస్తు పథకం ప్రకారం నిందితులు వెంబడించారు. పిల్లర్ నం. 836 వద్ద రాగానే ఖుస్రోద్దీన్, అజీముద్దీన్‌ల కళ్లలో మిరపపొడి చల్లి నగదు తో పరారయ్యారు. అదే సమయంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో సిసిటిఎస్‌ఎస్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి సిఐ సుబ్బారావుకు సమాచారం అందించారు. దీనితో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులు వదిలేసిన హోండా యాక్టివా ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలతో నిందితులు శంషాబాద్ విమానాశ్రయంలో ఉన్నట్లు గుర్తించి, వారు లక్నో పారిపోయేలోపే అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో ఒమర్ షరీఫ్, గౌస్ సద్దాం, హమీద్, ఖుస్రోద్దీన్ ఉన్నారు. పరారీలో ఉన్న మరో ఐదుగురి కోసం గాలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. ఈ కేసులో బాధితుడిగా ప్లాన్ ప్రకారం వ్యవహరించిన ఖుస్రోద్దీన్ నే ప్రధాన సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. డబ్బుల కోసం ఆశపడి ఇంత తతంగాన్ని నడిపించాడని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. 24 గంటల వ్యవధిలో కేసును చేదించిన కూకట్ పల్లి, సిసిఎస్ పోలీసులను అభినందించారు.

# సేంద్రియ ఎరువులు వాడకంతో రైతులకు మేలు

**-జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ**



**శామీర్ పేట్, మార్చి 17,(ప్రజాజ్యోతి)** సేంద్రీయ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం కాపాడడంతో పాటు రైతులకు ఎన్నో రకాల మేలు చేకూరుస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ పేర్కొన్నారు. మంగళవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోనీ రైతువేదికలో కేంద్ర ప్రభుత్వ నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ లో రసాయన రహిత సాగుపై రైతులకు విస్తృత శిక్షణ కల్పించారు. భూసారాన్ని పెంచే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువులను వాడడం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతోందని దీంతో రాబోయే రెండు, మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడా లేకుండా పోతుందన్నారు. భూసారాన్ని పరిరక్షించుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. సాంప్రదాయ సేంద్రీయ ఎరువులను వాడితే భూసారంని కాపాడుకోవడంతో పాటు పంట దిగుబడి సైతంఊహించని రీతిలో పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి పౌరుడు ఏదో ఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారని ఇందుకు రసాయన ఎరువులతో కూడిన పంట ఉత్పత్తులను తినడం వల్లనే ఈ అనారోగ్యాలు వస్తున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువులను పూర్తిగా పశువుల పేడ, చెరువులలో లభించే నల్ల మట్టి, నట్టలతో తయారు చేసిన కంపోస్టు ఎరువులతో కలిపి రూపొందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంనకు సంబంధించిన డైరీ లు, క్యాలెండర్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ వ్యవసాయ అధికారి వెంకట్ రామ్ రెడ్డి, ఏఓ ప్రవీణ,ఏఈఓ సురేష్ రెడ్డి,మూడుచింతలపల్లి మున్సిపల్ ఛైర్మన్ జామ్ రవి,మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్,నాయకులు బండి జగన్నాథం, భూమేష్ గౌడ్, నెల్లుట్ల ఆంజనేయులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ పార్టీ

**-రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి**

**-శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ ప్రదీప్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్, మార్చి 17 (ప్రజా జ్యోతి)** సోదర భావానికి మతసామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ పార్టీ అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ ప్రదీప్ రెడ్డి శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీకి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్తీక్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. కొలన్ ప్రదీప్ రెడ్డికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి, ముస్లిం సోదరులు పండ్లు వినిపించారు. ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి మత సామరస్యానికి సోదర భావానికి స్నేహ తత్వానికి పెట్టింది పేరుగా ఉంటుందన్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలో ఉంటున్న ముస్లిం సోదరులు నియమాలు పాటిస్తారని తెలిపారు. కుల మతాలకతీతంగా ఇఫ్తార్ విందులు జరగడం సంతోషాన్నిస్తుందని అన్నారు. నిరంతరం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడుతూ,రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆయన భవిష్యత్తులో మరింత ఎత్తు పేదగాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం శాంతి సామరస్యాలతో సంతోషంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళీధర్ రెడ్డి, మంచర్ల శ్రీనివాస్, చెక్కల ఎల్లయ్య, బుచ్చిరెడ్డి, గౌస్, శ్రీనివాస్, చక్రధర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజేందర్, హనుమంత్ ముదిరాజ్, చరణ్, యుగేందర్ రెడ్డి,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింలతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్న కేటీఆర్





**అల్వాల్ మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మౌలాలి డివిజన్ పరిధిలోని మనీషా కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని బి.ఆర్.ఎస్ నాయకుడు అమీనుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. అలాగే మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో శాంతి, సౌహార్ద్రం, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి శ్రద్ధలతో కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు

# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**-రైతులు తప్పకుండా నివారణ టీకాలు వేయించాలి**

**-జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు**

**-బీరుదాణా పశువులకు వాడొద్దని రైతులకు సూచనలు**



**యాచారం, మార్చి 17 (ప్రజాజ్యోతి):** జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మంగళవారం నల్లవెల్లిలో 7 మంది రైతులకు చెందిన 38 ఆవులు, 63 గేదెలకు మొత్తం 101 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తప్పకుండా టీకాలు వేయించాలని శ్రీనివాసరావు చెప్పారు. పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ హైదరాబాద్ నుంచి మినరలే మిక్చర్ కిలో రూ. 45 ల చొప్పున అందుబాటులో ఉందని చెప్పారు. రైతుల తమ పశువులకు బీరుదాణా వాడొద్దని వెటర్నరీ యూనివర్సిటీ నుంచి లభించే దాణా విక్రయించాలని సూచించారు. రైతులు తమ అవసరం మేరకు దాణా కోసం మండల పశు వైద్యాధికారిని సంప్రదిస్తే యూనివర్సిటీ నుంచి తెప్పించే ఏర్పాట్లు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి రేఖ, వీరారెడ్డి, జహంగీర్, వెంకటయ్య పాల్గొన్నారు.

# బాధితులకు అండగా.. న్యాయం జరిగే వరకు పోరాటం

## - శేఖర్‌కు న్యాయం చేయాలి

## - దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ



**చేవెళ్ల, మార్చి 17(ప్రజా జ్యోతి):** అన్యాయానికి గురైన బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇటీవల దాడికి గురైన దళిత జర్నలిస్టు శివగళ్ల శేఖర్ నివాసాన్ని ఆమె సందర్శించి పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కేసుల విషయంలో ఒత్తిళ్లకు లొంగవద్దని, నిందితులు ప్రలోభాలకు గురిచేసే అవకాశముందని హెచ్చరించారు. బాధితులకు లభించే చట్టపరమైన సహాయంపై అవగాహన కల్పించారు. షాబాద్ మండలం బొబ్బిలిగామ గ్రామానికి చెందిన మల్లేష్‌పై దాడి ఘటనలోనూ నిందితులకు కఠిన శిక్షపడే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. బాధితులకు దళిత స్త్రీ శక్తి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# సూరారం తెలుగు తల్లి నగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహణ



**కుత్బుల్లాపూర్ మార్చ్ 17(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం కాలనీ పరిధిలోని తెలుగు తల్లి నగర్‌లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమ్మాన శ్రీధర్ రెడ్డి,సిద్దనోల సంజీవరెడ్డి, మైసి శ్రీనివాస్,ఆకుల హరికిరణ్,చందు,రాజు చారి,రాంచందర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# రాజీవ్ గృహకల్పలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహణ



**కుత్బుల్లాపూర్ మార్చ్ 17(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప తెలుగు తల్లి నగర్ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మరియు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ , ప్రముఖ నాయకులు పుప్పాల భాస్కర్ , సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం కమిటీ సభ్యులు నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి ఉత్సాహంగా వేడుకలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు అయిన పసుల కృష్ణ , శేఖర్ , స్వరూప రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , పసుల లక్ష్మి , బాలకృష్ణ , రామకృష్ణ , లక్ష్మణ్ , డేవిడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## - అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలోని 15, 16 వ వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల" కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, 15 వ వార్డు కౌన్సిలర్ శైలజ ఆగి రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్య చురుకుగా పాల్గొన్నారు. శానిటేషన్ పనులను పరిశీలిస్తూ పరిశుభ్రతపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కట్టుదిట్టంగా ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, కృష్ణ నాయక్, తాళ్లపల్లి నరసింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఏసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు, మాజీ వార్డు సభ్యులు మల్లా రెడ్డి, పాటి



దామోదర్ రెడ్డి, అత్తెలీ రవీందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియకత్, వెంకట్ రెడ్డి, శేఖర్, మాజీ సర్పంచ్ భీమయ్య, పడాల ప్రభాకర్, రాజ వర్ధన్ రెడ్డి, మద్దెల జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, గుత్తి మల్లేష్, గణేష్ యాదవ్, మున్సిపల్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువజనోత్సవాలకు సిద్ధం అవ్వండి

## - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

## యువతకు పిలుపు




**మొయినాబాద్, మార్చ్ 17 (ప్రజా జ్యోతి):** విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్న "భగత్ సింగ్ స్మారక యువజనోత్సవాలను" జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమరంలో యువతకు మార్గదర్శకులుగా నిలిచిన భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్ ల ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, లౌకికత్వం, సమానత్వం కోసం వారు చేసిన త్యాగం భారత యువతకు చిరస్థాయిగా స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా రంగంపై దాడులు, ప్రజాస్వామ్య హక్కులపై జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో భగత్ సింగ్ ఆలోచనలు మరింత ప్రాసంగికంగా మారాయని తెలిపారు. యువత సమాజ మార్పు కోసం చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ యాప్స్ వంటి దుష్ప్రవర్తనల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చా వేదికలు, యువజన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మాల చందు, నితీష్, అరుణ్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామెల్ పై దాడి అనగరికం

## - సిపిఐ,దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**కుత్బుల్లాపూర్ మార్చ్ 17(ప్రజా జ్యోతి )** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై ఆర్ ఎస్ ఎస్,బీజేపీ గుండాల పై దాడిని నిరసిస్తూ నేడు జగతగిరిగుట్ట లాస్ట్ బస్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మందుల శామ్యూల్ పైన ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి నాయకులు పరుష పదజాలంతో తిట్టుకుంటూ ఇంటిపైన దాడి చేయడం అనాగరికమైన చర్యని జైశ్రీరామ్ అంటూ లంజాకొడకా అని తిట్టడం జై హిందూ మతం అంటూ ఎవరికి పుట్టినావు రా అని తిట్టడం అనేది వారి అహంకారానికి నిదర్శనం అని ఇది రాష్ట్రంలో బిజెపి చేస్తున్నటువంటి కుల రాజకీయాలని బ్రాహ్మణులను తిడితే మొత్తం హిందూ మతాన్ని తిట్టినట్టు ప్రచారం చేసుకోవడం ఈ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పడమేనని ఇలాంటి సంఘటనలు జరగడం వెనకాల మనువాద గుండాల హస్తముందని దీనికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లాంటి వాళ్ళ మాటలు కూడా తోడ్పాటు ఇస్తున్నాయని మంచిగా ఉన్నటువంటి రాష్ట్రాన్ని విద్వేషాలకు పెంచుతున్నటువంటి బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ సంఘటనతో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. హిందూ మతం పేరుతోటి దాడులు చేయడం మతాన్ని రాజకీయంగా వాడుకోవడం, హిందూ మతం అంటే కేవలం బిజెపి అన్నట్టు ప్రచారం చేసుకోవడం హిందూ మతాన్ని కించపరచడమేనని బండి సంజయ్ ఈ కుట్ర దాడి వెనకాల ఉన్న వారందరూ రాష్ట్రంలోని దళిత బహుజనులకు



క్షమాపణలు చెప్పాలని, దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత బహుజనులతో పాటు సిపిఐ కూడా బిజెపికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీనియర్ నాయకులు లింగయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాదిగ జర్నలిస్టు నాయకులు రామస్వామి తొండ వెంకట్ గణేష్ నరేష్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బాబు వల్లూరి బాబు,వెంకటేష్ సోమయ్య, హిందూ బిసి మహాసభ నాయకులు నరహరి, జై భీమ్ నాయకులు అల్వాల భాస్కర్,పరుశరాములు అశోక్ అరుణ్ సిపిఐ నాయకులు ఇమామ్,ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురు మందిర ఉత్సవాలకు మాజీ మంత్రి సబితాకు ఆహ్వానం

**చేవెళ్ల, మార్చి 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం గొల్ల గూడ గ్రామంలో ఈ నెల 22, 23 తేదీల్లో జరగనున్న శ్రీ సాందీప అచల ఋషి పరిపూర్ణ గురు మందిర 52వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలకు హాజరుకావాలని గురు మందిర వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం మంగళవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని కలిసి ఆహ్వానించారు. కార్యక్రమాల వివరాలను ఆమెకు తెలియజేశారు. ఆయన వెంట నిర్వాహకులు నాగుల శంకర్ గురుప్రసాద్, సర్పంచ్ చెవుల నిర్మల నర్సింలు, ఉప సర్పంచ్ ఈ. రాజేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు



# ఒక చుక్క రక్తం.. ఒక ప్రాణానికి కొత్త జీవితం

## - యువత ముందుకు రావాలి
## - దేవేందర్ గౌడ్ సేవ స్ఫూర్తి

**చేవెళ్ల, మార్చి 17(ప్రజా జ్యోతి):** ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఒక చుక్క రక్తం అందించడం అంటే వారి జీవితంలో కొత్త ఆశను నింపినట్టేనని మల్కాపూర్‌కు చెందిన దేవేందర్ గౌడ్ తన సేవా భావంతో చాటి చెప్పారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసి ఓ ప్రాణానికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్నవారి కళ్లలో కనిపించే ఆర్తి, వారి కుటుంబ సభ్యుల ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే సహాయం చేయడం నిజమైన మానవత్వమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రక్తదానం చేసిన ప్రతి క్షణం ఒక ప్రాణానికి కొత్త శ్వాసనిస్తుందని, అది మాటల్లో చెప్పలేని ఆనందాన్ని ఇస్తుందని అంటున్నారు. నేటి యువతలో సేవా స్ఫూర్తి పెంపొందాల్సిన అవసరం ఉందని, దేవేందర్ గౌడ్ లాంటి వారు సమాజానికి మార్గదర్శకులని కొనియాడుతున్నారు. అవసరం ఉన్నప్పుడు ఒక్క అడుగు ముందుకు వేస్తే ఎవరో ఒకరి జీవితాన్ని కాపాడగలమనే విషయాన్ని గుర్తించాలన్నారు. రక్తదానం చేయడం భయం కాదు.. అది బాధ్యత అని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ఈ మహత్తర సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నారు. "నేడు నేను.. రేపు నువ్వు" అన్న భావనతో ముందుకు వస్తే సమాజంలో ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. యువత రక్తదానాన్ని అలవాటుగా మార్చుకుని



సమాజానికి ఆదర్శంగా నిలవాలని, దేవేందర్ గౌడ్ చూపిన దారిలో నడిస్తే మరెన్నో కుటుంబాల్లో చిరునవ్వులు వెల్లువెత్తుతాయని పేర్కొన్నారు.

# శామీర్ పేట్ లో విలేకరులపై ఎఫ్ఐఆర్ నమోదు

**- మేడ్చల్ డీఎంహెచ్ఓ ఫిర్యాదుతో సంచలనం**
**- తప్పుడు వార్తలు, పరువు నష్టం, డబ్బుల డిమాండ్ ఆరోపణలు**
**-పలువురిపై కేసు నమోదు**




**శామీర్ పేట్, మార్చి 17,(ప్రజాజ్యోతి)** మల్కాజిగిరి జిల్లాలో పలువురు పత్రికా విలేకరులు, మీడియా ప్రతినిధులపై శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు కావడం సంచలనంగా మారింది. మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తప్పుడు కథనాల ప్రచారంపోలీసుల వివరాల ప్రకారం "నేటిధాత్రి" దినపత్రికలో మార్చి 12న ప్రచురితమైన కథనంలో డీఎంహెచ్ ఓ పై తీవ్ర దూషణాత్మక, అసత్య ఆరోపణలు ప్రచురించబడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. "లంచాలు తీసుకుని సినిమా నిర్మాణం", "పదవిని దుర్వినియోగం" వంటి ఆరోపణలు పూర్తిగా కల్పితమని, తన వ్యక్తిగత గౌరవం, వృత్తిపరమైన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని తెలిపారు.

**మరో కథనంతో వివాదం ముదిరింది**

మార్చి 13న "ఆరోగ్య శాఖలో అధికారుల అవినీతి కుంభకోణం...? " అనే శీర్షికతో మరో కథనం ప్రచురించడం ద్వారా తప్పుడు ప్రచారం కొనసాగించారని పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, తన వివరణ తీసుకోకుండా వార్తలు ప్రచురించడం జర్నలిజం నైతికతలకు విరుద్ధమని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం ఈ తప్పుడు కథనాలను వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఉద్దేశపూర్వకంగా విస్తృతంగా ప్రచారం చేశారని ఆరోపించారు. "మల్కాజిగిరి ఫ్రంట్ లైనర్స్", "డీఎంహెచ్వో న్యూస్ -- మేడిపల్లి" వంటి గ్రూపుల్లో వార్తలు షేర్ చేసి అపప్రథ కలిగించే ప్రయత్నం జరిగిందన్నారు.

**డబ్బుల డిమాండ్ ఆరోపణలు:**

ఈ ప్రచారాన్ని ఆధారంగా చేసుకుని కొంతమంది వ్యక్తులు డబ్బులు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో "రాజ్ న్యూస్" పేరుతో వీడియో ప్రసారం చేస్తామని బెదిరించి రూ. 5 లక్షలు డిమాండ్ చేసిన ఘటనను కూడా ప్రస్తావించారు.

**పదోన్నతులు, హోదాపై వివరణ:**

తన హోదా, పదోన్నతులపై కూడా తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వ ఉత్తర్వులు మరియు హైకోర్టు తీర్పుల ప్రకారం తాను చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తున్నానని స్పష్టం చేశారు.

**పలువురిపై కేసు నమోదు:**

ఈ వ్యవహారంలో నేటిధాత్రి చీఫ్ ఎడిటర్ కట్ట రాఘవేంద్ర రావు, తుపాకుల రమేష్, మరాటి మల్లేష్, రాజ్‌కుమార్ తో పాటు మరికొందరు వ్యక్తులు ప్రమేయం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

**దర్యాప్తు ప్రారంభం:**

ఫిర్యాదు ఆధారంగా శామీర్‌పేట పోలీసులు క్రైమ్ నెంబర్ నమోదు చేసి, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 308(3) ఆర్/డబ్ల్యూ 62 కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తును సంబంధిత అధికారికి అప్పగించి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్వో విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే మందుల సామెల్ పై దాడి అనగరికం.

## - సిపిఐ,దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై ఆర్ ఎస్ ఎస్, బీజేపీ గుండాల పై దాడిని నిరసిస్తూ నేడు జగతగిరిగుట్ట లాస్ట్ బస్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మందుల శామ్యూల్ పైన ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి నాయకులు పరుష పదజాలంతో తిట్టుకుంటూ ఇంటి పైన దాడి చేయడం అనాగరికమైన చర్యని జైశ్రీరామ్ అంటూ లంజాకొడకా అని తిట్టడం జై హిందూ మతం అంటూ ఎవరికి పుట్టినావు రా అని తిట్టడం అనేది వారి అహంకారానికి నిదర్శనం అని ఇది రాష్ట్రంలో బిజెపి చేస్తున్నటువంటి కుల రాజకీయాలని బ్రాహ్మణులను తిడితే మొత్తం హిందూ మతాన్ని తిట్టినట్టు ప్రచారం చేసుకోవడం ఈ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పడమేనని ఇలాంటి సంఘటనలు జరగడం వెనకాల మనువాద గుండాల హస్తముందని దీనికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లాంటి వాళ్ళ మాటలు కూడా తోడ్పాటు ఇస్తున్నాయని మంచిగా ఉన్నటువంటి రాష్ట్రాన్ని విద్వేషాలకు పెంచుతున్నటువంటి బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ సంఘటనతో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. హిందూ మతం పేరుతోటి దాడులు చేయడం మతాన్ని రాజకీయంగా వాడుకోవడం, హిందూ మతం అంటే కేవలం బిజెపి అన్నట్టు ప్రచారం చేసుకోవడం హిందూ మతాన్ని కించపరచడమేనని బండి సంజయ్ ఈ కుట్ర దాడి వెనకాల ఉన్న వారందరూ రాష్ట్రంలోని దళిత బహుజనులకు క్షమాపణలు చెప్పాలని, దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో



ఉన్నటువంటి దళిత బహుజనులతో పాటు సిపిఐ కూడా బిజెపికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీనియర్ నాయకులు లింగయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాదిగ జర్నలిస్టు నాయకులు రామస్వామి తొండ వెంకట్ గణేష్ నరేష్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బాబు వల్లూరి బాబు,వెంకటేష్ సోమయ్య, హిందూ బిసి మహాసభ నాయకులు నరహరి, జై భీమ్ నాయకులు అల్వాల భాస్కర్,పరుశరాములు అశోక్ అరుణ్ సిపిఐ నాయకులు ఇమామ్,ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచ పరివర్తన్‌తో సమాజంలో మార్పు



**చేవెళ్ల, మార్చి 17 (ప్రజా జ్యోతి):** సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 'పంచ పరివర్తన్' కార్యక్రమాన్ని చేపట్టింది. శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఐదు ప్రధాన అంశాలపై దృష్టి సారిస్తోంది. సామాజిక సమరసత, కుటుంబ వ్యవస్థ బలోపేతం, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వాడకం, పౌర విధుల నిర్వహణ అనే అంశాల ద్వారా సమాజంలో ఐక్యత పెంపొందించడం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుల, వర్గ భేదాలను తగ్గించి అస్పృశ్యత నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో సామాజిక సమరసతకు చిహ్నంగా హరిజన్ శివయ్య కుటుంబంతో కలిసి భోజనం నిర్వహించారు. కార్యక్రమంలో ఈశ్వర్ జీ, పత్తి సత్యనారాయణ, హరిజన్ రామకృష్ణ, సామ కృష్ణారెడ్డి, కారికే మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం



**బోయిన్ పల్లి, మార్చి 17. ప్రజా జ్యోతి.** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వార్డు-5 ఓల్డ్ గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన సుబ్రహ్మణ్యం గారి సతీమణి శైలజ అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు శస్త్రచికిత్స అవసరమని సూచించడంతో, బాధితురాలి కుటుంబ సభ్యులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సంప్రదించి ఆర్థిక సహాయం కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ తన కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేయించగా, శైలజకు రూ. 2 లక్షల 50 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు అయ్యింది. మంగళవారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో శైలజ కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శైలజ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా అభినందనలు

## - ఇఫ్తార్ విందులో పాల్గొన్న మైనంపల్లి



**బోయిన్ పల్లి, మార్చి 17. (ప్రజా జ్యోతి):** ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకుడు శివానంద్ యాదవ్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివానంద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మైనంపల్లి హనుమంత్ రావు, యువ నాయకులైన శివానంద్ యాదవ్ వంటి వారు పార్టీకి ఎంతో అవసరమని పేర్కొన్నారు. శివానంద్ యాదవ్‌కు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తన వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని తెలిపారు. యువ నాయకుడిగా ఆయన భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మున్నా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కండేస్తేడ్ ఎమ్మెల్యే బండి రమేష్, నల్లుల రాజేందర్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి

**-గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్**



**శేరిలింగంపల్లి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి):** గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశు రాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు.

# పారా అథ్లెటిక్స్ డిస్కస్ త్రో లో భారత్‌కు కాంస్యం




**శేరిలింగంపల్లి,మార్చి 17 (ప్రజాజ్యోతి):** దేశ రాజధానిలో జరిగిన న్యూఢిల్లీ వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీ 2026 లో హర్యానాకు చెందిన పారా అథ్లెట్ జ్యోతి అద్భుత ప్రదర్శన కనబరిచారు. న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈ ఈవెంట్‌లో మహిళల డిస్కస్ త్రో (ఎఫ్57 విభాగం)లో కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్) మద్దతుతో రాణిస్తున్న జ్యోతి రాబోయే ఆసియా పారా గేమ్స్, పారాలింపిక్స్‌కు సిద్ధమవుతున్న క్రమంలో ఈ విజయం కీలక మైలురాయిగా చెప్పవచ్చు. ప్రతిష్టాత్మక ప్రపంచ పారా అథ్లెటిక్స్ లో పతకం సాధించడం ద్వారా ఈ విభాగంలో సత్తా చాటారు. జ్యోతి సాధించిన ఈ విజయానికి ఆదిత్య మెహతా ఫౌండేషన్ అభినందనలు తెలిపింది. ఈ విజయాలకు మూల స్తంభాలుగా నిలిచిన అల్కాన్, జీఎంఎంసీఓ, ఇన్వెస్కో, ఫ్లట్టర్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ ఇండియాకు ఫౌండేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది

# మల్లెమనుగూడలో ఇఫ్తార్ విందు

**-- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**పరిగి, మార్చి 17 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని మల్లెమనుగూడలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస విరమింప చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసం శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అన్ని మతాల ప్రజలు సౌహార్దంతో కలిసి ఉండాలని కోరారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మౌలానా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీశైలం, స్థానిక నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

# మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా నిర్మాణాల దూకుడు..

**- సీజ్ చేసిన భవనాలే మళ్లీ నిర్మాణం...**

**- కాప్రాలో అధికారులపై అనుమానాల మబ్బులు..**

కాప్రా మున్సిపల్, మార్చి 17 (ప్రజాజ్యోతి)

ఉప్పల్ జోన్ పరిధిలోని కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు అదుపు తప్పుతున్నాయనే ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మున్సిపల్ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమ బాధ్యతను విస్మరిస్తున్నారని స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**- సీజ్ చేసిన భవనాలే మళ్లీ నిర్మాణం**

పద్మశాలి టౌన్‌షిప్‌లోని భావన ఋషి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనానికి ఎటువంటి అనుమతులు లేవని గుర్తించిన అధికారులు గతంలో సీజ్ చేశారు.

కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ విభాగం, సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు.

అయితే, తాజాగా అదే భవనాన్ని నిర్మాణదారుడు మళ్లీ వేగంగా పూర్తి చేస్తూ గృహప్రవేశానికి సిద్ధం చేస్తున్నాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల చర్యలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**- రెండుసార్లు సీజ్ చేసినా పనులు ఆగలేదు..**

చర్లపల్లి రైల్వే స్టేషన్ ఎదుట నిర్మాణంలో ఉన్న మరో భారీ భవనం విషయంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ భవనాన్ని అధికారులు రెండు సార్లు సీజ్ చేసినప్పటికీ, నిర్మాణదారుడు ఎలాంటి భయం లేకుండా పనులు కొనసాగించాడని స్థానికులు తెలుపుతున్నారు. కమర్షియల్ షట్టర్లు సీజ్ చేసినా తిరిగి తొలగింపునిర్మాణం యథేచ్ఛగా కొనసాగింపుటౌన్ ప్లానింగ్ చర్యలు కేవలం



నామమాత్రంగా మారినట్లు విమర్శలు..

**- రాజకీయ అండ -- అధికారుల పూర్తి సహకారం?**

అక్రమ నిర్మాణాలు ఇంత ధైర్యంగా కొనసాగడానికి రాజకీయ నాయకుల అండదండలు, కొంతమంది అధికారుల పూర్తి సహకారం కారణమని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోతూ, చట్టాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**- అధికారులను మేనేజ్ చేశాం" -- నిర్మాణదారుడి సవాల్.?.**

చర్లపల్లి ప్రాంతంలో అక్రమ నిర్మాణం చేస్తున్న నిర్మాణదారుడు.. "అధికారులను మేనేజ్ చేశాం, ఎవరు ఏం చేస్తారో చేసుకోండి" అంటూ బహిరంగంగా సవాల్ విసురుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.. దీంతో ప్రజల్లో అధికార వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తమవుతోంది.

**- జోనల్ కమిషనర్ జోక్యం కోరిన ప్రజలు..**

కాప్రా సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉప్పల్



జోనల్ కమిషనర్ రాధిక గుప్తా వెంటనే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణసహకరించిన అధికారులపై కఠిన చర్యలు అవసరమైతే ఉన్నత స్థాయి విచారణ అమలు చేయాలని కోరుతున్నారు.

**- ప్రజల ఆవేదన..**

"మున్సిపల్ చట్టాలను బహిరంగంగా ధిక్కరిస్తూ జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలు అధికార వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి" అంటూ స్థానికులు మండిపడుతున్నారు. కాప్రాలో కొనసాగుతున్న ఈ పరిణామాలు నగర పాలనపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.



# పిల్లలు మెట్ల మీద నుండి జారిపడితే అశ్రద్ధ చేయవద్దు

**తలకు తగిలే గాయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**అది ప్రాణాలకే ప్రమాదం కావచ్చు**

**మలక్ పేట్ యశోద ఆసుపత్రిలో మెదడు శస్త్రచికిత్సతో**

**12 ఏళ్ల బాలుడికి ప్రాణదానం**

**- యశోద హాస్పిటల్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ల**




**రాజేంద్రనగర్, మార్చి 17 (ప్రజా జ్యోతి)** పిల్లలు మెట్ల మీద నుండి జారిపడితే అశ్రద్ధ చేయవద్దని మలక్ పేట్ యశోద హాస్పిటల్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ల పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్ పేట్ యశోద హాస్పిటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చంద్రుళ్లతో కలిసి సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ల మాట్లాడారు. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న 12 సంవత్సరాలు బాలుడు ఉదయం సమయంలో స్కూల్లో మెట్ల పైనుంచి జారి పడడంతో 12 సంవత్సరాల బాలుడికి తలకు తీవ్రంగా గాయం కావడంతో అత్యవసర చికిత్స కొరకు మలక్పేట యశోద హాస్పిటల్ కి తీసుకురావడం జరిగింది బాలుడికి సుమారు ఐదు నిమిషాల పాటు కోల్పోవడం సంఘటన గుర్తు లేకపోవడం వంటి లక్షణాలు కనిపించాయి అన్నారు. అత్యవసర చికిత్సకు వచ్చినప్పుడు బాలుడు దాదాపు స్పృహ కోల్పోయే పరిస్థితులు ఉన్నాడని, స్కానింగ్ టెస్టులలో ఎడమ పారియేటర్ ప్రాంతంలో వాపు కనిపించడంతోపాటు ఎడమ కంటిలో ఆర్బిటాల్ హిమాటోమా ఉన్నట్లు గుర్తించమన్నారు. వెంటనే న్యూరోలాజికల్ పరీక్షలు రేడియాలజీ పరీక్షలు నిర్వహించామని సిటీస్కాన్ లో ఎడమ టెంపర్ ప్రాంతంలో గరిష్టంగా 24 మిల్లీమీటర్ల మందంతో పెద్ద ఏపీడ్యూరల్ హ్యామరేజ్ ఉండటం, ఎడమ టెంపర్ ఎముక విరగడం మెదడు మధ్యరేఖ కుడివైపు 7 మిల్లి మీటర్ల మేరకు మారినట్లు గుర్తించారు. డాక్టర్లు పరీక్షలు చేస్తుండగానే బాలుడు కోమాలోకి వెళ్లిపోయాడు అతని న్యూరోలాజికల్ పరిస్థితి క్షీణించే ప్రమాదం ఉండడంతో అత్యవసర చికిత్స చేయాలని నిర్ణయించాం అన్నారు. సాధారణ అన్నెస్టియాలో అత్యవసరంగా ఎడమ ప్రాంటో,టెంపోర్,పారియేటల్ క్రానియోటమీ విచ్చేసి ఎడమ టెంపరల్ ఎపిడ్యూరల్ హీమటోమామ తొలగించాం అన్నారు. రక్తస్రావం అవుతున్న రక్తనాళాన్ని సరిచేసి రక్తస్రావాన్ని ఆపి అనంతరం తల ఎముకను టైటానియం ప్లేట్లు, స్క్రూలతో తిరిగి అమర్చమన్నారు. షష్ఠ చికిత్స అనంతరం బాలుడిని న్యూరో ఐసియు కి తరలించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచడం జరిగింది అన్నారు. బాలుడికి వెంటిలేటర్ సహాయం అందించామని న్యూరో ఐసీయూలో పర్యవేక్షించి, మొదటి శస్త్ర చికిత్స అనంతరం రోజున విజయవంతంగా వెంటిలేటర్ తొలగించాం క్రమంగా న్యూరో లాజికల్ పరిస్థితి మెరుగుపడిందన్నారు. క్రమంగా బాలుడు కోల్పోవడం జరిగిందన్నారు మలక్ పేట్ యశోద హాస్పిటల్ విజయవంతంగా 12 సంవత్సరాల బాలుడికి మెదడు శాస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడడం జరిగింది అన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత

**కానిస్టేబుల్ నర్సమ్మ సేవలను అభినందనలు**

**బషీరాబాద్ మార్చి 17 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన అంజిలమ్మ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను పోలీసులు తిరిగి అందజేశారు. వివరాలకు వెళితే అంజలమ్మకు చెందిన మొబైల్ ఫోన్ గత నవంబర్ నెలలో పోగొట్టుకపోవడంతో ఆమె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన బషీరాబాద్ పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ గుర్తించారు. మంగళవారం అంజీలమ్మను పోలీస్ స్టేషన్కు పిలిపించి హెడ్ కానిస్టేబుల్ నర్సమ్మ ఆమెకు ఫోను అందజేశారు. తన పోగొట్టుకున్న ఫోను తిరిగి పొందిన సందర్భంగా అంజలమ్మ బషీరాబాద్ ఎస్ఐ, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి పత్రం..

**కులకచర్ల మండలం మార్చ్ 17 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కులకచర్ల మండల బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ గారి ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.
మండల పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.

**బీజేపీ నాయకులు లేవనెత్తిన ప్రధానాంశాలు:-**
ఈ సందర్భంగా టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య, దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుత్

**రైతు భరోసా:** రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని, వెంటనే 3 విడతల 'రైతు భరోసా' నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇస్తున్న 2 లక్షల ఉద్యోగాలు మరియు నిరుద్యోగ భృతి వెంటనే విడుదల చేయాలని అన్నారు..

**పెన్షన్ల మంజూరు:-** అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఒంటరి మహిళలకు కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. గృహ నిర్మాణం: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం వెంటనే నిధులు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం



చేయాలన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు వెంటనే అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రజా సమస్యలను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి చాపల గూడెం సర్పంచ్ స్వప్న గోపాల్, చేపలగూడెం ఉపసర్పంచ్ గండి సిద్దయ్య, మండల ప్రదాన కార్యదర్శులు సిహెచ్ హన్మంత్ పోమల నరేష్ పెరమళ్ళ వెంకటేష్ సీనియర్ నాయకులు నీరటి కర్ణయ్య పోషయ్య ఓబీసీ మోర్చా అధ్యక్షులు చలి వేంద్రం మహేష్ గాదె మల్లేష్ వెల్లచెడు రాజు కొండ ఆంజనేయులు అన్నసారం శ్రీశైలం మహమ్మాదాబాద్ లాలు బెందురు ఆంజనేయులు సిహెచ్ వెంకట్రాములు గుంటి సాయన్న శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో ప్లాట్ల మోసం బట్టబయలు

## - ఇద్దరు అరెస్ట్, పరారీలో పలువురు

**పరిగి, మార్చి 17 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలో ప్లాట్ల పేరుతో అమాయక ప్రజలను మోసం చేసిన భారీ రియల్ ఎస్టేట్ మోసం కేసును పరిగి పోలీసులు వెలికితీశారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరికొంతమంది నిందితులు పరారీలో ఉన్నారు. పోలీసుల వివరాల ప్రకారం, నజీరాబాద్ తాండాకు చెందిన కాట్రవత్ అమ్రి బాయి (36) మొయినాబాద్ మండలం పెద్దమంగళారం గ్రామ శివారులోని సర్వే నంబర్లు 210, 211, 212లో ప్లాట్ నంబర్ 13 కొనుగోలు చేసిన విషయంలో మోసపోయినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు అసలు విషయాన్ని బయటపెట్టారు. ఇప్పటికే 1998లో ఈ భూమి జి. సురేశ్ రెడ్డి, జి. శ్రీనివాస రాజులకు అగ్రిమెంట్ ద్వారా వెళ్లగా, అనంతరం కోర్టు తీర్పు మేరకు 2011లో వారి పేర్లపై రిజిస్ట్రేషన్ జరిగింది. అప్పటి నుంచి వారు భూమిని స్వాధీనం చేసుకుని ఉన్నారు. అయితే 2019లో హర్షవర్ధన్ రావు, నరేందర్ రెడ్డి తదితరులు కలిసి రాఘవేంద్ర కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పేరుతో అక్రమంగా ప్లాటింగ్ చేసి, తమదేనని చెప్పి అమాయక ప్రజలకు ప్లాట్లు విక్రయించి కోట్ల రూపాయలు దోచుకున్నట్లు విచారణలో తేలింది. ఈ క్రమంలో బాధితురాలు అమ్రి బాయి తన కుటుంబ సభ్యులతో కలిసి 500 గజాల ప్లాట్‌ను రూ. 30 లక్షలకు కొనుగోలు చేసి మోసపోయారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన హర్షవర్ధన్ రావు (ఎ1), నరేందర్ రెడ్డి (ఎ5)లను పోలీసులు అరెస్ట్ చేశారు.




మిగిలిన నిందితులు హరికిరణ్, రఘురాం యాదవ్, కృష్ణ యాదవ్, శ్రీకాంత్, మణికాంత్ రెడ్డి, ధన్‌రాజ్, గోపాల్, మహేందర్ తదితరులు పరారీలో ఉండగా, వారిని త్వరలోనే అరె–స్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ కేసును డీఎస్పీ ఎన్. శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఎస్ఐ బి. మోహన్ కృష్ణ సిబ్బందితో కలిసి చాకచక్యంగా విచారించి నిందితులను పట్టుకున్నారు.
కేసు నంబర్ 100/2026గా నమోదు చేసి, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..! రోడ్డుపై రాళ్ల కుప్పలు

## - సంబంధితశాఖ అధికారుల మౌనం!

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 17(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలోని మేకలగండి ప్రాంతంలో గోధుమ గూడ రోడ్డు లో జరుగుతున్న రోడ్డు పనులు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రహదారిపై రాకపోకలు తీవ్రంగా అంతరాయానికి గురవుతున్నాయి. మంగళవారం టిప్పర్ లారీ ద్వారా మట్టి, రాళ్లను తీసుకొచ్చి రోడ్డు పక్కన వేయాల్సి ఉండగా, సగానికి పైగా రోడ్డుపైనే వేయడం జరిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా నాగారం నుంచి యాలాల వం–కు సుమారుగా 10 గ్రామాల ప్రజలు వికారాబాద్ నుంచి రాకపోకలు సాగిస్తారు. ద్విచక్ర వాహనాలు చిన్న వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది పీక్ అవర్స్ సమయంలో ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు గంటల తరబడి ఇరుక్కుపోతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆగ్రహానికి దారి తీస్తోంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పట్టించుకోనితనం కలిసి ప్రజల జీవనాన్ని కష్టతరం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని క్లియర్ చేసి, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# "పాలలో కప్ప!"

## కేసారం గ్రామంలో కలకలం -- నాణ్యతపై ప్రశ్నల వెల్లువ




**మోమిన్ పేట్. మార్చ్ 17 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ మండలం కేసారం గ్రామంలో ఒక షాకింగ్ ఘటన వెలుగుచూసింది. స్థానికంగా కొనుగోలు చేసిన ఎష్ట్రఅతీబఋశ్రీఝ వీఊశ్రీని పాల ప్యాకెట్‌ను ఓపెన్ చేసి గిన్నెలో పోస్తుండగా, అందులో నుంచి కప్ప ఒక్కసారిగా బయటికి ఎగిరి దూకడంతో మహిళ భయాందోళనకు గురయ్యింది. ఈ సంఘటనతో ఆమె తీవ్రంగా ఖంగుతిని, వెంటనే పాలను బయట పారబోసింది. ఈ ఘటన గ్రామంలో పెద్ద చర్చకు దారితీసింది. ప్యాకేజింగ్ సమయంలోనే ఇలాంటి లోపాలు ఎలా జరుగుతున్నాయన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వినియోగదారుల ఆరోగ్య భద్రత పట్ల పాల సరఫరా సంస్థలు ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నాయో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థులు ఈ విషయంపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నాణ్యత నియంత్రణ చర్యలు కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు. ఈ ఘటన వినియోగదారులలో భయాందోళనలకు కారణమవుతుండగా, ఆహార భద్రత ప్రమాణాల అమలు ఎంత కీలకమో మరోసారి గుర్తు చేసింది.

# నీటి కష్టాల్లో ప్రజలకు అండగా సర్పంచ్

## ట్యాంకర్లతో దాహార్తి తీర్చిన సర్పంచ్ కిష్టయ్య



**మోమిన్ పేట్. మార్చి 17 (ప్రజా జ్యోతి)** మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వేళ, కేసారం గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య చొరవ తీసుకొని ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీర్చారు. కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు, వృద్ధులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన సర్పంచ్ వెంటనే స్పందించారు. గ్రామంలోని ప్రతి వాడకు ట్యాంకర్ల ద్వారా నీటిని పంపిణీ చేయిస్తూ ప్రజలకు ఉపశమనం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కిష్టయ్యను అభినందిస్తూ, అత్యవసర సమయంలో వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల అవసరాలపై ఎప్పటికప్పుడు దృష్టిసారిస్తూ ముందుండి పనిచేస్తున్న సర్పంచ్‌కు గ్రామస్థులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# గ్రామసభలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నవనీత చంద్రశేఖర్

**బషీరాబాద్ మార్చి 17 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం బద్లాపూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం సర్పంచ్ నవనీత చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో "వికసిత భారత్ -- రోజ్గార్ మరియు ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ)" విబి –జి రామ్ –జికు సంబంధించిన ఆడిట్ కార్యక్రమంనిర్వహించబడింది . ఈ ఆడిట్‌లో పథకం అమలు, పనుల పురోగతి, ఖర్చుల వివరాలు మరియు లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలపై సమగ్రంగా సమీక్ష చేయబడింది. సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజల సమక్షంలో ఈ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ నవనీత చంద్రశేఖర్ పథకం సక్రమ అమలు కోసం అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత గ్రామ ఉపసర్పంచ్ మంజుల, వార్డ్ మెంబర్స్, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.